# కుందేలు - పక్షి - పిల్లి



అనగనగా ఒక అడవి లో చెట్టు తొర్రలో కపింజలము అనే పక్షి ఉండేది. ఒక రోజున దానికి ఆకలి వేసి ఆహారం కోసం వెళ్ళి తిరిగి తిరిగి కొంచం ఆలస్యంగా చెట్టు దగ్గరకు వచ్చేటప్పటికి దాని తొర్రలో దీర్ఘకర్ణమనే పేరుగల కుందేలు ఆక్రమించుకొని ఉంది. ఇదేమి అన్యాయము నేను మేతకు వెళ్ళి వచ్చేటంతలో నా ఇల్లు ఆక్రమించుకొన్నావు అని అడగగా "ఖాళీగా ఉన్న ఇంటికి, రాజు లేని రాజ్యమునకు, మొగుడు లేని ఆడదానికి బలవంతుడైన వాడు అధికారి, నేను బలవంతుడను అందుకని ప్రస్తుతం నేనే ఈ తొర్రకు యజమానిని, నేను విడిచి వెళ్ళను" అని బదులు చెప్పింది.అది కాక చెరువులు, నూతులు ఎవరి ఆక్రమణలో ఉంటే అవి వారివే అని నేను ఈచోటు వదలను అంది.

అది విన్న కపింజలము "కొంచమైన సిగ్గు లేకుండా నా ఇల్లు ఆక్రమించుకొని అది నీదని డబాయిస్తున్నావా ఈ విషయం తేలాలంటే మధ్యవర్తి దగ్గరకు వెళ్ళి తీర్చుకొందాము రా, లేకపోతే మన ఇద్దరికి పెద్ద పోట్లాట అవుతుంది" అంది.

PDF created with pdfFactory trial version www.pdffactory.com

సరే పెడదాము పద అని బయలుదేరి కొంత దూరం పెళ్ళింతర్వాత కపింజలము మనము యెవరి దగ్గరకు పెడుతున్నాము అంది. అందుకు ఆ కుందేలు "ఇక్కడకు దగ్గరలోనే ఉన్న నది దగ్గర దధికర్ణుడు అనే పిల్లి ఉంది. అతను చాలా ఉత్తముడు. ఇక్కడికి దగ్గరలో ఉన్న వారందరికి అతని మీద చాలా నమ్మకము. కాబట్టి అతని దగ్గరకు పెళ్ళి మన పోట్లాట తీర్చుకొందాము" అని చెప్పింది.

అందుకు కపింజలము "పిల్లి చాలా క్రూరమైన జంతువు కదా దానిని యెట్లా నమ్ముతావు" అని అడిగింది.అప్పుడు కుందేలు "దధికర్ణుడు చాలా ఉత్తముడు, ఈ చుట్టుపక్కల వాళ్ళందరకూ తెలుసు కాబట్టి భయపడవలసిన పని లేదు" అంది.

"నీకు లేని భయము నాకెందుకు పద అతని దగ్గరకే పెడదాము" అని ఆ రెండూ కలిసి దధికర్ణుని దగ్గరకు పెళ్ళి దూరంగా నిలబడి"మాకు ఇంటి పిషయమై పోట్లాట వచ్చింది నువ్వు పెద్దమనిషిగా తీర్పు చెప్పాలి" అని అడిగాయి.

ఆ మాటలు పిని పిల్లి నెమ్మదిగా తల యెత్తి చూసి "నేను చాలా ముసలి దానిని నాకు సరిగ్గా కనపడటంలేదు పినపడటంలేదు కాబట్టి కాస్త దగ్గరకు వచ్చి చెప్పండి" అంది.

పిల్లి మాటలు పిని కుందేలు మరియు కపింజలము దగ్గరకు పెళ్ళుటకు కొంత భయపడుతుండగా పిల్లి వాటి భయము చూసి "నా ఇంటికి చుట్టాల లాగా వచ్చి భయపడతారెందుకు ధర్మంగా ఉంటే మనము క్షేమంగా ఉంటాము, ధర్మం తప్పితే నాశనం అవుతాము. చేసిన మంచి మాత్రమే మనతో ఉంటుంది.ధర్మమును మనము

PDF created with pdfFactory trial version www.pdffactory.com

కాపాడినచో అది మనలను కాపాడుతుంది. నేను యెప్పుడూ నిజమే మాట్లాడతాను. అబద్ధములు చెప్పేవాడు నరకానికి పోతాడు. కాబట్టి నేను నీచంగా ఆలోచించి అబద్ధములు ఆడను. దేవుని మాత్రమే ప్రార్థిస్తూ అహింసా వ్రతము పాటిస్తూ చాంద్రాయణమనే వ్రతములో ఉన్నాను. నా ఈ వ్రతముల మహిమ వలన వచ్చిన శక్తితో మీ ధర్మసందేహములన్నీ తీరుస్తాను" అంది.

దీంతో నమ్మకము కలిగిన కుందేలు మరియు కపింజలము పిల్లికి దగ్గరగా చేరి తమ సందేహము చెప్పబోగా ఆ పిల్లి వెంటనే వాటిని రెండింటిని ముందరి కాళ్ళతో గట్టిగా పట్టుకొని చంపి తినేసింది.

**కాబట్టి పిల్లలూ ఈ కథ లోని నీతి యేమిటి ?**
**నీచులను, క్రూరులను యెప్పుడూ**
**నమ్మ కూడదు.**

Keywords: Telugu Chinna Pillala Kathalu, Pillala Neeti Kadhalu, Telugu lo chinna pillala kosam neeti kathalu, telugu short stories, kids stories , pilli, dadhi karNuDu, kapinjalamu, dIrghakarNuDu, pakshi, kundElu, marjAlam katha, jataka kathalu, jataka kadhalu.

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com